

## కాలువల్లో పూడికతీత పనులు

**ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :** ప్రత్యేక డ్రైవర్‌లో భాగంగా పూడికతీత పనులపై నగరపాలక సంస్థ ప్రత్యేక దృష్టిసారించాలని పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ మున్సిపల్ శాఖ సిబ్బందికి సూచించారు. బాలాజీ నగర్ మసీదు సెంటర్ లో సైడ్ డ్రైన్ల పూడికతీత పనులను డాక్టర్ పొంగూరు నారాయణ నగర కమిషనర్ నందన్, హెల్త్ ఆఫీసర్ చైతన్య తదితర అధికారులతో కలిసి పరిశీలించారు. పూడికతీతపనులు వేగవంతం చేసేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు. నగర టిడిపి అధ్యక్షులు మామిడాల మధు ,కార్పొరేటర్ వెంకటేశ్వర్లు రెడ్డి ,టీడీపీ డివిజన్ ప్రెసిడెంట్ అమ్మా పెంచల్ చౌదరి ,కోఆర్డినేటర్ గౌతం ,ప్రియాంక ,సిటీ మహిళా అధ్యక్షురాలు కళ్యాణి ఉన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి

## 'విశాఖ'లో తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి - సిఐటియు డిమాండ్

ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక సంఘాల నాయకులు

**ప్రజాశక్తి-నెల్లూరు**

విశాఖ ఉక్కు పరిశ్రమలో పనిచేస్తున్న 4 వేల మంది కాంట్రాక్టు కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.వి ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, ఇతర కార్మిక సంఘాలు నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ ప్రాంతంలో నిరసన ప్రదర్శన చేపట్టాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం ప్రయివేటీకరణ చేసేందుకు అవసరమైన చర్యలను వేగంగా ముందుకు వేస్తుం దని,దీనికి వ్యతిరేకంగా కార్మికులందరూ ఐక్యం అయి ఆందోళన చేస్తుంటే ఆ పరిశ్రమకు చెందిన 4వేల మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించారన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను పరిరక్షించాల్సిన కనీస బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ వైసిపి ఈ అంశంపై ఎక్కడా ప్రస్తావించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్, ఏఐఎఫ్‌టియు న్యూ కమిటీ నాయకులు యానాదయ్య మాట్లాడారు. సిఐటియు నాయకులు కత్తి శ్రీనివాసులు,కె.సురేష్, పి. సూర్యనారాయణ, మూలం ప్రసాద్, బి.రాంబాబు, పి.మురళీ, అల్లంపాటి శ్రీనివాసులు ఉన్నారు.

**సిఐటియు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో**

కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో విశాఖ స్టీల్ ప్లాంట్ లో నాలుగు వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను ఏకపక్షంగా తొలగించడానికి నిరసిస్తూ సిఐటియు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు. సోమవారం నిర్వహించిన ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్ కుమార్, రూరల్ కార్యదర్శి కె. పెంచల నరసయ్య మాట్లాడారు. సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్, నాయకులు అల్లాడి గోపాల్, పి. నరసింహ రెడ్డి, ఎం. సుధాకర్, కే. కోటేశ్వరరావు, సురేష్, సుబ్బయ్య, కే. కష్ణమూర్తి, జనార్ధన్, చందు పాల్గొన్నారు.

ర్యాలీనుద్దేశించి మాట్లాడుతున్న నాయకులు

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కమిషనర్ నందన్

## స్వర్ణాంధ్ర విజన్-2047 మార్గదర్శకాలు

**ప్రజాశక్తి- నెల్లూరు కార్పొరేషన్:** స్వర్ణాంధ్ర విజన్ – 2047 మార్గదర్శకాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం చంద్రబాబు నెల్లూరు నగర కమిషనర్ నందన్ తదితర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ 2047 సాధనకు అవసరమైన ప్రణాళికలను అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎస్ ఇ రామ్మోహన రావు, డిప్యూటీ డైరెక్టర్ మాధురి, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, ఇంజినీరింగ్ విభాగం ఈ.ఈ శేషగిరిరావు పాల్గొన్నారు.

# మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహించాలి

## ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక జిల్లా కమిటీ డిమాండ్

**ప్రజాశక్తి-నెల్లూరు**

ఉపాధ్యాయ బదిలీల ప్రక్రియ మాన్యువల్ కౌన్సెలింగ్ విధానం లో మాత్రమే నిర్వహించాలి ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం నగరంలోని విద్యా శాఖ జిల్లా కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక జిల్లా కమిటీఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. రాష్ట్రంలో అన్ని ఉపాధ్యాయ సంఘాలు ఏక తాటి పై నిలిచి మాన్యువల్ కౌన్సెలింగ్ మాత్రమే నిర్వహించాలనే నినా దంతో నిరాహార దీక్ష చేపట్టామని నాయకులు పేర్కొన్నారు. ఈ శిబిరానికి ఉపాధ్యాయ సంఘాల స్టీరింగ్ కమిటీ సభ్యులు పాల్గొని ప్రసంగించారు. విద్యా శాఖ అధికారులు నియమ నిబంధనలకు విరుద్ధంగా జాబితా తయారు చేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయుల ఇబ్బం దులు పరిగణనలోకి తీసుకోకుండా మానసిక ఒత్తిడికి గురిచేసే బదిలీలకు సంబంధించిన ఆప్షన్స్ పెట్టించడం సరైన విధానం కాదన్నారు. ఈ నిరాహారదీక్ష కార్యక్రమం లో ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక జిల్లా స్టీరింగ్ సభ్యులు ఎం పిచ్చి బాబు, అనిల్ కుమార్, చలపతి శర్మ నరసింహులు, కృష్ణారెడ్డి, మధుసూదన్ రావు, శివ శంకర్ రెడ్డి ,ఎస్ పద్మజ, రవి ప్రసాద్, కష్టారెడ్డి, రాజగోపాల్ చారి, వివి శేషులు, దశరం రాములు, అజయ్ బాబు, రఘురామిరెడ్డి, నవకో టేశ్వరరావు, రియాజ్ పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

## 'జగనన్న పోరుబాట'ను జయప్రదం చేయాలి : బుర్రా

**ప్రజాశక్తి-కందుకూరు :** జగనన్న పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కందుకూరు నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ కోరారు. పొగాకు రైతుల సమస్యలు వినడానికి వారికి ధైర్యం చెప్పడానికి వారి తరపున పోరాటం చేసి వారికి గిట్టుబాటు ధర ఇప్పించడానికి ప్రజా నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 11న ఉదయం 09:30 కు ప్రకాశం జిల్లా పొదిలికి వస్తున్నట్లు తెలిపారు.

## కందుకూరు ఎస్ఐగా శివ నాగరాజు

**ప్రజాశక్తి-కందుకూరు :** కందుకూరు పట్టణంలో శాంతి భద్రతలు కాపాడడానికి కషి చేస్తానని నూతనంగా ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన శివ నాగరాజు చెప్పారు. ఒంగోలు ఎస్ఐగా పనిచేస్తున్న శివ నాగరాజును కందుకూరు పట్టణ ఎస్ఐగా బదిలీ చేశారు. ఆ మేరకు ఆయన సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయనను కలిసిన విలేకర్లతో మాట్లాడారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్ఐ శివ నాగరాజు

## 'టిఆర్ఆర్' విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి-కందుకూరు :**కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంసెట్ -2025లో విజయ కేతనం ఎగురవేశారని ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి తెలిపారు. ఇంజనీరింగ్ విభాగం లో ఎంసెట్ -2025 కు హాజరైన వి చైతన్య, పి.బలరాం, జి బాలు ,పి మనోజకుమార్ ,కే భరత్ కుమార్, ఏ మనోజకుమార్, బి నరహరి,యెన్ వెంకటేశ్వర్లు ,టి మదన్ ,పి తేజరఘువర్ధన్,బి చైతన్య కుమారి బీపీసీ విభాగములో అగ్రికల్చర్ , ఫార్మసీ కోర్సులకొరకు -2025 ఎస్‌కె హుసెన్ , కావేరి ,కే అంజలి,కె మనీష ,పీవీ దీపికా,ఎల్ గుణశ్రీ విద్యార్థులందరూ మెరుగైన ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి తెలిపారు.

## యోగాపై అవగాహన

**ప్రజాశక్తి-నెల్లూరు :**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖపట్నంలో జూన్ 21వ తారీఖున ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యోగా దినోత్సవం కు మద్దతుగా ప్రజలకు అవగాహన కల్పించడానికి సోమవారం చిల్డ్రన్స్ పార్క్ వద్ద నిర్వహించిన ర్యాలీలో జిల్లా విద్యుత్ శాఖ ర్యాలీ చేపట్టింది. ఆ శాఖ సూపరిండెంటింగ్ ఇంజనీర్ వి.విజయన్ పాల్గొన్నారు.

**ప్రజాశక్తి -గుడ్లూరు :** గుడ్లూరులో యోగాంధ్ర కార్యక్రమంపై ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ర్యాలీ సోమవారం నిర్వహించారు. ఈనెల 21న జరిగే యోగాను జయప్రదం చేయాలన్నారు

**ప్రజాశక్తి-కందుకూరు :**మండలంలోని పందలపాడు ప్రజలు వయస్సుతో సంబంధం లేకుండా ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటున్నారని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే అన్నారు. జూన్ 21న ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం పందలపాడులో యోగాపై అవగాహన ర్యాలీ చేపట్టారు. పందలపాడు గ్రామ సచి వాలయం ఇన్‌ఛార్జి సెక్రెటరీ చదలవాడ స్వప్న , టిడిపి నాయకులు కంజుల రామచంద్రా రెడ్డి , సర్పంచ్ ప్రతినిధి కూనం శింగారెడ్డి , అంగన్వాడీ వర్కర్స్ రేపూరి శశికళ ఉన్నారు.

**లింగసముద్రం :**ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఆరోగ్యం గా ఉండడంతో పాటు మనసు ప్రశాంతంగా ఉంటుందని మండల పరిషత్ అభివద్ధి అధికారి కట్టా శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన లింగసముద్రంలోని మండల పరిషత్ అభివద్ధి కార్యాలయం నుండి ఉద్యోగులతో ర్యాలీ నిర్వహించారు. ఎపిఒ దయాసాగర్, పంచాయతీ కార్యదర్శి మాధవరావు పాల్గొన్నారు.

## పేగు వ్యాధుల నివారణపై అవగాహన

**ప్రజాశక్తి-నెల్లూరు :**శరీరంలోని అన్నీ అవయవాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రధానంగా ప్రేగు ఆరోగ్యంగా ఉండాలని, ప్రేగును ఆరోగ్యంగా ఉంచుకుంటే శరీరం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని మెడికవర్ హాస్పిటల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ కే. శ్రీధర్ రెడ్డి తెలిపారు. ప్రేగు యొక్క ప్రాముఖ్యత, జీర్ణ సంబంధిత సమస్యలు, చికిత్సలపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. మోతాదుకు మించిన చక్కెర పదార్థాలకు, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని, తగినంత నీరు తాగాలని, ఒత్తిడిని తగ్గించుకునేందుకు యోగా, ధ్యానం ఉపయోపడపడతాయన్నారు

## 'తైక్వాండో' విజేతలకు అభినందనలు

**ప్రజాశక్తి-కందుకూరు :**గత నెల 28 నుంచి ఈనెల 1వ తేదీ వరకు ఒడిశ్శా రాష్ట్రంలోని కటక్ పట్టణంలో జరిగిన ఎనిమిదవ ఓపెన్ తైక్వాండో నేషనల్స్ ఛాంపియన్షిప్ లో కందుకూరుకు చెందిన పలువురు క్రీడాకారులు పాల్గొని పతకాలు సాధించారని జిల్లా కార్యదర్శి ఎస్కే అబ్దుల్ సలాం తెలిపారు. ఈ పోటీలలో పతకాలు సాధించిన క్రీడాకారులను ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకష్ణ అభినందిం చారు. ఆయన మాట్లాడుతూ తైక్వాం డో అనే క్రీడా స్పోర్ట్స్ కోటాలో గుర్తింపు పొంది ఉన్నదని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి విద్యతో పాటు క్రీడలలో కూడా రాణించాలని పిలు పునిచ్చారు. పథకాలు సాధించిన బాలికల విభా గంలో బి. లక్ష్మి అక్షర శ్రీ (బంగారు పతకం)సి. సి. లక్ష్మి ప్రియ (బంగారు పతకం) బాలుర విభాగంలో ఏ.మన్విత్ రాజ్ (బంగారు పతకం)జి. త్రినాథ్ (బంగారు పతకం) టి. ఉత్తం ప్రేమ్ సాత్విక్ (రజత పథకం) పి. సాయి శ్రీ వాత్సవ్ (రజత పతకం) సి. మోహిత్ కేసరి నందన్ (కాంస్య పథకం) సాధించారు.పథకాలు సాధించిన క్రీడా కారులను టీం కోచ్ గా వ్యవహరించినటువంటి పి. అఖిల్ ను జాయింట్ కలెక్టర్ గోపాలకష్ణ, డిఎస్‌డివో రాజరాజేశ్వరి, జిల్లా తైక్వాండో అధ్యక్షులు ఉన్నం వీరస్వామి, జిల్లా కార్యదర్శి ఎస్‌కె అబ్దుల్ సలాం అభినందించారు.

# ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

**ప్రజాశక్తి-నెల్లూరు**

ప్రజలు సంతప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్‌రావు అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, డ్వామా పిడి గంగాభవాని, హౌసింగ్ పిడి వేణుగోపాల్, జిల్లా సర్వే అధికారి నాగశేఖర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 383 అర్జీలను ప్రజలు అందజేశారు.

**కార్పొరేషన్ కార్యాలయంలో :**

**నెల్లూరు కార్పొరేషన్ :**టిడ్కో గృహాల లబ్ధిదారుల సమస్యలను ప్రత్యేక ప్రణాళికతో పరిష్కరిస్తామని నెల్లూరు నగర కమిషనర్ వై ఓ నందన్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్న ఫిర్యాదులను పరిష్కరించడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని కమిషనర్ వై.ఓ నందన్ అన్ని విభాగాల అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ ఓ.వై.నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. అందరూ సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు.

**కారుణ్య నియామకంపై ఫిర్యాదు..**

**నెల్లూరు కార్పొరేషన్ :** కోర్టు వివాదంలో ఉన్న సమయంలో మునిసిపల్ ఉద్యోగిగా కారుణ్య నియామకం ఇవ్వడంపై బాధితురాలు కమిషనర్ నందన్ దృష్టికి తీసుకెళ్లారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో జరిగిన గ్రీవెన్స్ డే సందర్భంగా సిఐటియు నెల్లూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అజయ్ కుమార్, నాగేశ్వరరావు తదితరులతో కలిసి బాధితురాలు కామాక్షి కమిషనర్‌కు అర్జీ అందజేశారు. ఇంజనీరింగ్ శాఖ లో ఉద్యోగిగా ఉన్న సమయంలో తన భర్త వై.చంచయ్య 2024 జనవరి 12న మరణించారన్నారు. తాను అంగన్‌వాడీ వర్కర్ గా ఉపాధి పొందుతున్నానన్నారు. తన భర్త మరణానంతరం తనకు రావాల్సిన ఉద్యోగంపై వివాదం ఉందన్నారు. అది కోర్టులో ఉందన్నారు. ఉద్యోగ నియామకాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని 2024 అక్టోబర్ 17న కోర్టు ఆర్డర్ ఉందన్నారు. ఇంతలో లక్ష్మీ జ్యోత్స్నకు నియామకం ఇచ్చారని కామాక్షి తెలిపారు.దీనిపై తనకు న్యాయం చేయాలని కోరారు.

**కందుకూరు :**కందుకూరు మున్సిపాలిటీలో సోమవారం నిర్వహించిన ప్రజా పిర్యాధుల, డయల్ యువర్ కమిషనరు కార్యక్ర మానికి ద్వారా 4 అర్జీలు వచ్చినట్లు మున్సిపల్ కమి షనరు కె. అనూష తెలిపారు. అందరు సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

కందుకూరులో..

## కళాశాల గుర్తింపును రద్దు చేయాలి : ఎఐఎస్ఎఫ్

**ప్రజాశక్తి-కందుకూరు :** పట్టణంలో శ్రీ వివేకా జూనియన్ కళాశాలను రద్దు చేయాలని ఎఐఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఆ సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో కందుకూరు కొటారెడ్డి భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడారు. కందుకూరు పట్టణంలో గల గాయత్రి జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఇంగ్లీష్ పేపర్ పరీక్షల కోసం పట్టణంలోని వివేక జూనియర్ కళాశాలలో సెంటర్ వేశారన్నారు. ఆ సందర్భంగా వివేక విద్యాసంస్థలకు సంబం ధించిన యాజమాన్యం గాయత్రీ కళాశాలలో మెరిట్ గా చదువుతున్న కొంతమంది విద్యార్థుల పేర్లను సేకరించి వారు రాసినటువంటి ఇంగ్లీష్ పేపర్లను ట్యాంపరింగ్ చేశారని ఆరోపించారు. రిజల్ట్ అనంతరం విద్యార్థి, వారి తల్లిదండ్రులు, కళాశాల యాజమాన్యం వారు ఇంటర్ బోర్డు అధికారులను ఆశ్రయించారన్నారు. . దీనిపై ఇంటర్ బోర్డ్ అధికారులు శ్రీ వివేక కళాశాలపై నిజనిర్ధారణ కమిటీ వేసి వస్తవాలు తెలితే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. నిజనిర్ధారణ కమిటీ వారు రావడం రిపోర్టు ఇవ్వడము జరిగినప్పటికీ ఇప్పటివరకు శ్రీ వివేక కళాశాల యాజమాన్యంపై ఎటువంటి చర్యలు తీసుకోలేద న్నారు. ఇటువంటి కళాశాలలపై చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో విద్యావ్యవస్థ పూర్తిగా గాడి తప్పుతుందన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :**విద్యార్థులందరూ క్రమశిక్షణ, అంకితభావం, సంకల్పం అనే మూడు సూత్రాలను శ్రద్ధాశక్తులతో ఆచరించి ఉన్నత లక్ష్యాలు అందుకోవాలని నెల్లూరు పార్లమెంటుసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని కస్తూరిదేవీ గార్డెన్స్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో పదోతరగతి, ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ పేరుతో ప్రతిభా పురస్కారాల ప్రదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, కోవూరు, కావలి ఎమ్మెల్యేలు ప్రశాంతిరెడ్డి, దగుమాటి కృష్ణారెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ కె కార్తీక్, నగర మేయర్ స్రవంతి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని పదోతరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన 250 మంది, ఇంటర్‌లో 34మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.20వేలు విలువ గల చెక్కు, మెడల్, సరిఫికెట్లను అతిథులు ప్రదానం చేశారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సరికొత్త ఆలోచనలతో విద్యారంగం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిభా పురస్కారాలతో విద్యార్థులను సత్కరించి ప్రోత్సహించడం చాలా సంతోషంగా ఉందని, గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబుకు ఎంపీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీరావు, సమగ్రశిక్ష ఏపీసీ వెంకటసుబ్బయ్య, జిల్లా వృత్తివిద్య అధికారి మధు బాబు, ఇంటర్‌మీడియట్ అధికారి వరప్రసాద్‌రావు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పురస్కారాలు అందజేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు

## ఎన్‌టిఆర్ జయంతిలో 'సోమిరెడ్డి'

**ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :**టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆస్ట్రేలియాలో ఎన్‌టిఆర్ జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అక్కడ జరిగిన ఉత్సవాల్లో ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ సిఎంకు రాని ఆలోచనలు ఎన్‌టిఆర్ కు వచ్చాయన్నారు. యువగళం పాదయాత్రతో లోకేష్ రాజకీయాల్లో కొత్త చరిత్ర సృష్టించి ఎన్‌టిఆర్ కుటుంబంలో మూడో తరం హీరోగా నిలిచారన్నారు.

ఆస్ట్రేలియాలోని ఉత్సవాల్లో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

# కొండి కందుకూరులో మట్టి మాఫియా

## అధికారుల అండదండలు -భారీగా ముడుపులు అందుకుంటున్న వైనం

**ప్రజాశక్తి-కందుకూరు :** కందుకూరు మండలం కొండ కందుకూరు గ్రామంలోని చెరువులో పంచాయతీ అనుమతులు లేకుండా పట్టపగలే మట్టి మాఫియా చెలరేగి పోతోంది. అదే గ్రామంలో గంగ కుంట లో తవ్వకాలు జరుపబోగా గ్రామస్తులు సర్పంచ్ అడ్డుకున్నారు. మళ్లీ సోమవారం చెరువులో డి ఈ స్థాయి అధికారి అండ దండలతో మట్టి తవ్వుతున్నారు. ఇదేంటని స్థానికులు, సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య అడుగగా ఎవరికి పోవాల్సినవి వారికి పంపాం. ఇంక ఎవ్వరూ అడ్డుకుంటారో చూస్తాం అంటూ దురుసుగా మట్టి మాఫీయా ప్రవర్తిస్తున్నదని సర్పంచ్ తెలిపారు. సర్పంచ్ ఈ విషయాన్ని డి ఈ తో సంప్రదించేందుకు కార్యాలయం వద్దకు వెళ్లి ఫోన్లో సంప్రదించగా చూద్దాం పర్మిషన్ కాపీ ఉంది నేను ఆఫీసు పనిమీద వేరే కాంప్ లో ఉన్నాను అంటూ నీళ్ల నములు తున్నాడని సర్పంచ్ బ్రహ్మయ్య తెలిపారు.పర్మిషన్ ఉంటే నిబంధనల ప్రకారం సంబంధిత అధికారులు అక్కడ ఉండి తప్పని సరిగా మార్కింగ్ ఇవ్వాలి.పరిమితికి మించి (లోతు) తవ్వకాలు జరుపకుండా చర్యలు తీసుకోవాలి. ఏ కారణం చేత మట్టి తవ్వకం జరుపుతున్నారో లిఖిత పూర్వకంగా పర్మిషన్ లో పొందు పరచాలి. ఆ కాపీ ని పంచాయితీ కార్యాలయంనికి పంపించాలి. ఆతరువాత తవ్వకాలు జరపాలి. కానీ ఇక్కడ విరుద్ధంగా అధికారులే అడ్డం ఉండి పంచాయతీకి రావలసిన సంపదను మాఫియాకు మద్దతుగా ఉంటూ దోచిపెట్టడం దుర్మార్గంగా అని సర్పంచ్ మండి పడ్డారు. ఈ క్రమం లో అధికారులకు భారీ గా ముడుపులు అందించినట్లు మట్టి మాఫియా బహిరంగంగా చెప్పడం చర్చనీ యాంశమైంది. .కుంటను అడ్డగోలుగా తోవ్వడంతో దాని రూపం కోలుపోతుందని సర్పంచ్ ఆందోళన వ్యక్తచేశారు.



ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్న దృశ్యం

## 11కు కాకాణి పిటిషన్లు వాయిదా

### మరికొన్ని కేసులు నమోదు

**ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :**మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డికి సంబంధించిన అన్ని కేసులు ఈనెల 11కు వాయిదా వేశారు. నెల్లూరు జైల్లో రిమాండ్‌లోని కాకాణి గోవర్ధన్‌రెడ్డి బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికే రెండు సార్లు వాయిదా వేశారు. సోమవారం బెయిల్ కోసం నగరం 5వ మున్సిపల్ మేజిస్ట్రేట్ జిల్లా కోర్టులో వాదోపవాదనలు జరిగాయి. న్యాయమూర్తి సుమ 11నకు వాయిదా వేశారు. మూడు రోజులు పోలీసు కస్టడీ పూర్తి చేసుకొని జైలుకు వెళ్లారు. మళ్లీ విచారణ కోసం పోలీసులు కస్టడి కోరినట్లు తెలిసింది. దీనిని 11కు వాయిదా వేసినట్లు సమాచారం. మంగళగిరి పోలీసులు పిటి వారంట్ ఇచ్చినట్లు తెలిసింది. సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమో హన్‌రెడ్డి ఫొటోలు మార్ఫింగ్, ఫోర్జరీ సంతకాలు తదితర విషయాలపై సిఐడి వారెంట్ వేసినట్లు తెలిసింది. దీనిని 11నకు వాయిదా వేశారని సమాచారం. రిమాండ్ పూర్తవుతోన్న సమయంలో కాకాణి పై పలురకాల కేసులు నమోదు చేస్తున్నారు.

## 'ఉపాధి' బకాయిలు చెల్లించాలి

**ప్రజాశక్తి -గుడ్లూరు :** గుడ్లూరు మండలంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలందరికి గత తొమ్మిది వారాలుగా కూలీలకు రావలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని మండల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు జి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల ఎంపిడిఒ కార్యాల యంలో వై వెంకటేశ్వరరావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఆ సంఘం జిల్లా నాయకులు జి వెంకటేశ్వర్లు మాట్లాడారు. డ్రామా కష్ణయ్య గుత్తి మల్లికార్జున బీరకాయలు వెంకటేశ్వర్లు మద్దిశెట్టి జాలయ్య ఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 'ఉపాధి' పనులు పరిశీలన

**ప్రజాశక్తి - లింగసముద్రం :** ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీలు త్వరగా రావాలని, పనులు చేసుకుని వెళ్లాలని ఏపీఓ దయాసాగర్ చెప్పారు. సోమవారం ఆయన మండలంలోని యర్రారెడ్డి పాలెం పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. సందర్భగా ఉపాధి కూలీలతో మాట్లాడుతూ ఉదయం పూట పనులకు వచ్చే కూలీలు త్వరగా వచ్చే విధంగా చూసుకోవాలని చెప్పారు.

## 'ఉపాధి' సిబ్బందికి సూచనలు

**ప్రజాశక్తి - లింగసముద్రం :** మండలానికి మంజూరైన పశువుల తొట్టెలను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అభివద్ధి అధికారి కట్టా శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ అధికారులు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పనికి మూడు దశల్లో ఫోటోలు ఉండాలని, పనిచేసే సమయంలో అధికారుల పరిశీలన జరగాలని చెప్పారు. మండలానికి 32 పశువుల తొట్టెలు మంజూరయ్యాయని వాటిని ప్రారంభించి పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. ఎపిఒ దయాసాగం ఉన్నారు.

## గర్భిణులకు వైద్య పరీక్షలు

**ప్రజాశక్తి -గుడ్లూరు :** గుడ్లూరు లోని ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ జాతీయ ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని 25 మంది గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య అధికారిని డాక్టర్ సాయి ప్రియాంక డాక్టర్ రమ్య ఆధ్వర్యంలో ఈ పరీక్షలు చేశారు. ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవార్డులు ప్రదానం

**ప్రజాశక్తి - వలేటివారిపాలెం :** ప్రభుత్వం ప్రకటించిన షైనింగ్ స్టార్స్ అవార్డులకు మండలం నుంచి ఏడుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. మండలం నుండి 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సోమవారం ప్రభుత్వం అవార్డులను ప్రదానం చేశారు. 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థులకు రూ.20,000 నగదు, ప్రశంసా పత్రంతో పాటు పతకాన్ని నెల్లూరు కస్తూర్బా గార్డెన్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, డిప్యూటీ డిఈఓ, తదితర జిల్లా అధికారుల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.

## పారిశుధ్య కార్మికుల ఆందోళన

**నెల్లూరు :** కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నాయకుడు కొండా అనిల్ తమను కించపరిచేవిధంగా మాట్లాడారని జిజిహెచ్‌లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ఆందోళన చేశారు. సోమవారం జిజిహెచ్‌లో ఓపి టికెట్లు తీసుకొనే ప్రాంతంలో పారిశుద్ధ్య కార్మికులు కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నాయకుడికి మధ్య మాటామాటా దూర్భషలాడుకున్నారు. ఈ వ్యవహారం వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ , వైద్యశాల సూపరింటిండెంట్ దృష్టికి వెళ్ళినట్లు సమాచారం.

## అంగన్‌వాడీ కేంద్రంలో 'బడిబాట'

**ప్రజాశక్తి -గుడ్లూరు :** ఐదేళ్లలోపు చిన్నారులందరినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో తప్పనిసరిగా చేర్పించాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి పిలుపునిచ్చారు. గుడ్లూరు లోని ఒకటో నెంబర్ అంగన్వాడి కేంద్రంలో బడిబాట కార్యక్రమం సోమవారం నిర్వహించారు అంగన్వాడీ కార్యకర్తలు శారద ,లలితమ్మ పాల్గొన్నారు.

## డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న కూటమి ప్రభుత్వం

**ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ :** రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చడానికి చంద్రబాబు ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని వైసిపి రాష్ట్ర మహిళా విభాగ జోనల్ అధ్యక్షురాలు మొయిల్లా గౌరీ అన్నారు. సోమవారం ఆమె విడుదల చేసిన ఒక ప్రెస్ నోట్లో వాస్తవాలను మరుగునపరిచి దానిని వక్రీకరించి లేని విషయాలను జోడించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నంలో జర్నలిస్ట్ చేసిన వ్యాఖ్యలను వైసిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి ఆపాదించి ఏడాది పాలనలో వైఫల్యాలనుంచి తప్పించుకోవడానికి చంద్రబాబు వేస్తున్న ఎత్తుగడలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.

## 'శాంతినికేతన్' విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

**ప్రజాశక్తి-అనంతసాగరం**

మండలంలోని శాంతినికేతన్ విద్యాలయం విద్యార్థులకు నెల్లూరులోని కస్తూర్బా కళాక్షేత్రంలో షైనింగ్ స్టార్ ప్రతిభ అవార్డుల కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఇఒ బాలాజీ రావు చేతుల మీదుగా ప్రతి విద్యార్థికి రూ.20వేల నగదు, ప్రశంసా పత్రాలు మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన అనంతసాగరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన శాంతినికేతన్ విద్యార్థులు ఐర్రెడ్డి లహరి, చల్లా అనన్య, పసల పూజిత, సత్వాల జీవిత, కొండా మహితలను, యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ జి.ప్రభాకర్, డైరెక్టర్లు పి.నరసింహులు, ఎస్‌కె.కరీం ప్రధానోపాధ్యాయులు ఎం.భువనేశ్వరి పాల్గొన్నారు.

## అటవీశాఖ ఎఫ్‌బిఒపై ఫిర్యాదు

**ప్రజాశక్తి-ఉదయగిరి :** మండల పరిధిలోని శకునాలపల్లి బీట్ అధికారి పి.భానుతేజ అక్రమాలపై స్థానిక సిబ్బంది అటవీ శాఖ రేంజ్ అధికారి బివిఎస్ కుమార్ రాజుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శకునాలపల్లి విఎస్ఎస్ జామాయిల్ చెట్లను నరికి అక్రమంగా తరలించారని విఎస్ఎస్ సభ్యులు ఫిర్యాదు చేశారన్నారు. అక్రమ జామాయిల్ తన ట్రాక్టర్ ద్వారానే తరలించిన మాట వాస్తవమేనని అటవీ అధికారులు ఎదుట లిఖితపూర్వకంగా దేవమ్మచెరువు ప్రాంతానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ ఒప్పుకున్నట్లు తెలిపారు. విఎస్‌ఎస్ సభ్యులు వచ్చి లిఖిత పూర్వకంగా ఎఫ్‌బిఒపై ఇచ్చిన ఫిర్యాదుపై నివేదిక ఉన్నతాధికారులకు అందజేస్తామని అనంతరం తదుపరి చర్యలు ఉంటాయన్నారు.

## సేవా పురస్కారాలు అందజేత

**ప్రజాశక్తి-కావలి :** కావలి రెడ్‌క్రాస్ భవనంలో వాయిస్ ఆఫ్ ముస్లిం మైనారిటీ వ్యవస్థాపక అధ్యక్షులు మొఘల్ సలీంబేగ్ ఆధ్వర్యంలో యుటిఎఫ్ అధ్యక్షులు షేక్.ముజీబ్.అహమ్మద్ అధ్యక్షతన ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా వివిధ విభాగాల్లో అంకిత భావంతో విశిష్ట సేవలు అందించిన వారికి సలీంబేగ్ దివంగత లియాఖ్ బాంబే టైలర్స్ అధినేత, మొఘల్ ఐజ్ఞభాయ్ పేరుమీద ముఖ్యఅతిథుల ద్వారా దుశ్శాలువా పుష్పమాల, మెమెంటోలతో ఘనంగా సత్కరించి, సేవా పురస్కారాలు అందజేశారు. టైలర్స్ విభాగంలో విజేత టైలర్స్ రమేష్, వైఎస్ టైలర్స్ వైఎస్ శ్రీహరి, జీలాని, ఫక్రు, కావలి రెడ్‌క్రాస్ నుండి ప్రతిష్టాత్మక గౌరవ భారత రాష్ట్రపతి అవార్డు ఎంపికయిన బీద లక్ష్మినందన్, 82సార్లు రక్తదానం చేసిన కావలి రెడ్‌క్రాస్ అధ్యక్షులు దాకారపు రవిప్రకాష్, సామాజిక సేవ, విద్య విభాగంలో సర్వజన అధ్యక్షులు, రోటరీ క్లబ్, కావలి, ఉపాధ్యాయిని కుమారి జి.కళ్యాణి, గౌరవ సేవా పురస్కార కమిటీ చైర్మన్ ఎంపిక చేయబడినారు. పై సన్మాన గ్రహీతలకు సగర్వంగా సత్కరించి, తగురీతిలో గౌరవించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవికుమార్, స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు, షేక్ ఖాదర్ బాషా, రెడ్‌క్రాస్ బాధ్యులు హరినారాయణ రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త అంకిరెడ్డి రమేష్ రెడ్డి, విశ్రాంత పిడి కొల్లేశ్వరయ్య, రంగ, దిగ్ జామ్ రఫీ, చేపూరు చిన్న, గుంటూరు పాపవాలి దిలీప్ కుమార్, శిరాజ్ బేగ్, తోట వెంకటేశ్వర్లు, ప్రసాద్ రావు, జమీర్, రఫీ, కరీముల్లా, భక్షుభాయ్ కుటుంబసభ్యులు, ఆత్మీయులు తదితరులు హాజరయ్యారు.

## తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉండాలి

**ప్రజాశక్తి-కావలి :** డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ, వెంగళరావు నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ల ఆధ్వర్యంలో సోమవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకం కింద గర్భిణులకు, బాలింతలకు వైద్య శిబిరం నిర్వహించారు. పి.హెచ్.సి వైద్యులు ఎం.మహేష్ మాట్లాడుతూ వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. తదుపరి డాక్టర్ రామ్‌సెంటర్ వారు ఐరన్ పోలిక్ సిరప్‌లు, కాల్షియం, విటమిన్స్ టాబ్లెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, కమ్యూనిటీ ఆర్గనైజర్ ప్రసాద్, ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, గర్భిణులు పాల్గొన్నారు.

## హుండీ ఆదాయం లెక్కింపు

**ప్రజాశక్తి-దుత్తలూరు :** దుత్తలూరు మండలం, నర్రవాడ గ్రామంలో వేంచేసియున్న శ్రీ వెంగమాంబ పేరంటాలు అమ్మవారి హుండీ లెక్కింపు జరిగింది. సోమవారం యు.జానకమ్మ, కార్యనిర్వహణాధికారి, శ్రీ హరినారాయణ స్వామి దేవస్థానం, నెల్లూరు వారి పర్యవేక్షణలో కార్యనిర్వహణాధికారి వెట్టెగుంట ఉష్ణశ్రీ ఆధ్వర్యంలో శ్రీ వెంగమాంబ అమ్మవారి హుండీ లెక్కింపు నిర్వహించారు. తేది.13.05.2025 నుండి తేది.09.06.2025 వరకు రెండు నెలల 27 రోజులకు గాను మొత్తం రూ.12,10,630 నగదు వచ్చిందని ఆలయ సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో ఎపిజిబి నర్రవాడ బ్రాంచ్ సిబ్బంది, రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ బృందం, దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం

**ప్రజాశక్తి-కావలి :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాల సందర్భంగా సామాజిక బాధ్యతగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి యస్.హరీష్ తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాలలో భాగంగా సోమవారం కావలి పట్టణ శివార్లలోని చేవూరు గ్రామంలోని ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో 54 మంది రక్తదానం చేశారు. సిబ్బంది రక్తం సేకరించారు.

## అక్రమంగా గ్రావెల్ తరలిస్తే చర్యలు

**ప్రజాశక్తి-బిట్రగుంట :** బోగోలు మండలంలో అక్రమంగా గ్రావెల్ తరలిస్తే కఠిన చర్యలు తప్పవని బిట్రగుంట ఎస్ఐ బొజ్జ నాయక్ హెచ్చరించారు. బోగోలు చెరువు సమీపాన చెంచులక్ష్మిపురం దక్షిణాన అక్రమంగా మట్టి, గ్రావెల్ తరలిస్తున్న ఎక్స్ వేటర్‌ను రెండు ట్రాక్టర్లను ఆదివారం అదుపులో తీసుకున్నారు.

## తాగునీటి అవస్థలకు తాత్కాలిక ఊరట

**ప్రజాశక్తి-కలిగిరి :** మండలంలోని చిన్నానలూరు పంచాయతీ పరిధిలోని తూర్పు మాలపాలెం గ్రామ ప్రజలు వారం రోజులుగా తీవ్రమైన తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని చేతి పంపులు పనిచేయక పోవడం, మోటార్ చెడిపోవడంతో గ్రామ ప్రజలు అల్లాడిపోతున్నారు. ఈ సమస్య పై పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఎటువంటి ప్రయోజనం లేకపోవడంతో గ్రామ ప్రజలు నిస్సహాయ స్థితిలో ఉన్నారు. పరిస్థితి తీవ్రతను గుర్తించిన 8వ వార్డు సభ్యులు కారుపోతల మార్కండేలు, గడ్డం రంజాన్ సహకారంతో గ్రామ ప్రజలకు అండగా నిలిచారు. పంచాయతీ నుంచి ఎటువంటి సహాయం అందకపోవడంతో, తమ సొంత నిధులతో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని గ్రామానికి సరఫరా చేసి ప్రజలకు తాత్కాలిక ఊరట కల్పించారు.

# ‘ఉపాధి’ బకాయిలు చెల్లించాలని వినతులు

కొడవలూరులో వినతిపత్రం అందజేస్తున్న మంగళ పుల్లయ్య

**ప్రజాశక్తి-కొడవలూరు :** ఉపాధిహామీ కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలని ఎపి వ్యకాస జిల్లా కార్యదర్శి మంగళపుల్లయ్య డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కార్మిక సంఘం డిమాండ్ సోమవారం ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా, మండల కమిటీల ఆధ్వర్యంలో అన్ని మండల కార్యాలయాల్లో కూలీలు చెల్లించాలని నిరసన ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. కొడవలూరు మండలంలో ఎంపీడీఓ కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య హాజరై మాట్లాడారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగ కరంగా ఉందన్నారు. ఈ చట్టం ద్వారా మండలంలోని అన్ని గ్రామాలలో పనులు కల్పించాలని కోరారు. పని ప్రదేశాలలో చట్ట ప్రకారంగా కల్పించాల్సిన వసతులు కల్పించాలన్నారు. కాలువ పనులు లాంటి చేసినప్పుడు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. అదేవిధంగా కూలీలకు 200 రోజుల పని కల్పించాలని రూ.600 కనీస వేతన ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గోనె దయాకర్, భూలోకం కాంతారావు, వడ్లపూడి నరసయ్య, అల్లంపాటి చిట్టిబాబు, పరుశురామయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-జలదంకి :** ఉపాధి హామీ పథకం పటిష్టంగా అమలు జరపాలని జలదంకి మండల రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం పిలుపుమేరకు తహశీల్దారుకు అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 200 రోజుల పని రోజు కూలి రూ.600 ఇవ్వాలని, పేస్లిప్పు ఇవ్వాలని, మజ్జిగ, మంచినీళ్ళు, టెంటు, ఆటో ఛార్జీలు, గడ్డపార, చెలకపారా సర్పంచు కొనడానికి డబ్బులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం మాల్యాద్రి, మండల నాయకులు వైద్యుల వెంకటస్వామి, బి సుజాత, వెంక రెడ్డి, లక్ష్మీరెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-మర్రిపాడు :** మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు బకాయిలు విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎంపిడిఒ నాగేశ్వరప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన గ్రామీణ పేదలందరికీ జాబ్ కార్డులు మంజూరు చేసి 200 రోజులు పని దినాలు కల్పించాలని కోరారు. మండలవ్యాప్తంగా ఉపాధి కూలీలకు 12 వారాలకు బకాయిలు చెల్లించలేదన్నారు. అదేవిధంగా కూలీలకు 200 రోజులు పని కల్పించి కనీస వేతనం రూ.600 కనీస వేతనం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సయ్యద్ రహంతుల్లా, సిఐటియు మండల కార్యదర్శి బత్తుల రత్నయ్య పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-అనంతసాగరం :** ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు బకాయి డబ్బులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం మరియు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనంతసాగరం ఎంపిడిఒ ఆఫీస్‌లో సీనియర్ అసిస్టెంట్ కంటే ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్‌బాషా మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగులూరు వెంకటేష్, వంశీ, మస్తాన్ బాషా, హమీద్, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-కావలి :** కావలి ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతుందని రైతులకు 90శాతం సబ్సిడీతో ఐదెకరాలకు సరిపడా విత్తనాలు రైతులు కౌలురైతులకు అందించాలని, పెట్టుబడి సాయం పథకం అమలు చేయాలని కోరుతూ సోమవారం రైతుసంఘం ఆధ్వర్యంలో కావలి తహశీల్దారు పి.శ్రావణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు దమ్ము దర్గాబాబు, పి.పురుషోత్తం, పి నరసింహారావు, మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-కోవూరు :** ఉపాధి హామీ బకాయిలను వెంటనే ఇవ్వాలని వ్యకాస జిల్లా నాయకులు పెద్దబ్బయ్య డిమాండ్ చేశారు. వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల అభివృద్ధి అధికారి ఎంపీడీఓకు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గండవరపు విజయ్ కుమార్, పూనమల్లి జానకిరామయ్య, గండవరపు బుజ్జయ్య, గండవరపు శేషయ్య, మారు బోయిన సుబ్బారావు, ఎస్ కే అప్రోజ్, హరి, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-ముత్తుకూరు :** ముత్తుకూరు మండల అభివృద్ధి అధికారి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నక్క రాదయ్య మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దుంపల ఏడుకొండలు, నాయకులు గడ్డం అంకయ్య, షేక్ మస్తాన్, సా కే నాగరాజు, ఎన్ శ్యాం ప్రసాద్, ఇమామ్ సాహెబ్, ఏడుకొండలు, దాసరి అంకయ్య పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీరేట్లను పెంచాలంటూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు జొన్నలగడ్డ వెంకమరాజు డిమాండ్ చేశారు. బుచ్చిరెడ్డి పాలెం పట్టణం సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలి రేట్లను పెంచాలంటూ సోమవారం మండల పరిషత్ అభివద్ధి కార్యాలయంలో జిల్లా వ్యవసాయ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ వెంకమరాజు మండల అభివృద్ధి అధికారి శ్రీహరికి వినతిపత్రం అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో జాబ్ కార్డులు లేనివారికి వెంటనే ఇవ్వాలన్నారు.

**ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం :** ఉపాధి హామీ కూలీలు పనులు చేస్తున్న సమయంలో వారికి పార, గడ్డపార, మంచినీరు, మందుల కిట్లు లాంటి మౌలిక సదుపాయాలు ఆ ప్రాంతంలో ఏర్పాటు చేయాలన్నారు. పనులు చేసే సమయంలో ప్రతిరోజూ రెండుసార్లు ఫొటోలు తీస్తున్నారు. ఆ విధంగా కాకుండా ఒక్కసారి మాత్రమే ఫొటోలను తీయాలంటూ ఆయన కోరారు. నిత్యం ఉపాధి హామీ పనులు ఉండేలా చూడాలని సిపిఎం తరపున డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్య.కా.స.జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, తంబి రమణయ్య, ఎస్.కె ఖాదర్ బాషా షేక్ జానీ బాషా, తదితరులు పాల్గొన్నారు.

విచారణ చేపడుతున్న అధికారులు

## ‘ఉపాధి’పై విజిలెన్స్ అధికారుల విచారణ

**ప్రజాశక్తి-దుత్తలూరు**

దుత్తలూరు మండలం నర్రవాడ పంచాయతీలో ఉపాధి హామీ పనులలో భారీగా అక్రమాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఇచ్చిన పిర్యాదుపై సోమవారం జిల్లా విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టారు. ఈ మేరకు ఉపాధి హామీ జిల్లా విజిలెన్స్ అధికారిణి విజయలక్ష్మి గ్రామస్తులను అడిగి ఉపాధిహామీ పనులు జరుగు విధానం గురించి తెలుసుకొన్నారు. ప్రశ్నించిన కూలీలను ఫీల్డ్ అసిస్టెంట్ బెదిరిస్తున్నారని కనీస కూలి కూడా రాకుండా చూస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. జిల్లా అధికారులు ఉపాధి హామీ కూలీల సమస్యలను విచారణ జరిపి జిల్లా కలెక్టర్ కు నివేదిక పంపుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధి హామీ జిల్లా విజిలెన్స్ అధికారి విజయ లక్ష్మి, ఎపిడి ఎం.మృధుల, ఎపిఒ బహ్మయ్య, పంచాయతీ కార్యదర్శి మురళి, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నేత వెంకయ్య మృతి

**ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు**

తోటపల్లిగూడూరు మండలం, చింతోపు గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు పరుశు వెంకయ్య(50) సోమవారం మృతి చెందారు. వెంకయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వచ్చారు. దాంతో కుటుంబ సభ్యులు వెంకయ్యకు ఆస్పత్రిలో చికిత్స ఇప్పించారు. ఆయన ఆరోగ్యం కుదుట పడకపోగా మరింత విషమించడంతో మృతి చెందారు. వెంకయ్య భౌతికకాయాన్ని సిపిఎం సీనియర్ నాయకులు వేగూరు వెంకయ్య, కాల్తిరెడ్డి రమణమ్మ, నాగమ్మ తదితరులు సందర్శించి భౌతికకాయంపై ఎర్ర జంఖానా కప్పి ఘనంగా నివాళులర్పించారు.

## మహిళలపై అనుచిత వ్యాఖ్యలు తగవు

**ప్రజాశక్తి-కావలి :** రాజధాని మహిళలపై అనుచితంగా ప్రవర్తించిన, అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలని కావలి పట్టణ టిడిపి మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం కోరారు. సోమవారం కావలి డిఎస్‌పి శ్రీధర్‌ను కలిసి సాక్షి ఛానెల్, అలాగే జర్నలిస్టులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## సంయమనంతో సమస్యను పరిష్కరించుకోవాలి

**ప్రజాశక్తి-కొడవలూరు**

ఇరు పార్టీ నాయకులు సంయమనం పాటించి భూ వివాదాల సమస్యలను పరిష్కరించుకోవాలని టిడిపి మండల అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్ నాయుడు కోరారు. సోమవారం తహశీల్దారు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే లో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జీవీఎన్ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# రేషన్‌కార్డు ఇప్పించండి సార్..

**ప్రజాశక్తి - కావలి :** పాదం విజయలక్ష్మి 37వ వార్డు వికలాంగురాలు, భర్త వదలి వేసి షుమారు 7సంవత్సరాలైంది. ఆమె రేషన్ కార్డు భర్త పేరుపై వున్నది ఆయన నన్ను వదిలి వెళ్ళినందున తన కుమారుడి పెళ్లి అయినందున తాను తన కుమారుడే కలసి వుంటున్నామని కనుక, తనకు సపరేటు కార్డు ఇవ్వాలని ఆమె కోరింది. ఈ కార్యక్రమంలో మండవ వెంకటరావు టిడిపి విభిన్న ప్రతిభా వంతుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కావలి వికలాంగుల కాలనీ ప్రెసిడెంట్ మండవ వెంకటరావు పాల్గొని, దివ్యంగురాలికి సెపరేట్ రేషన్ కార్డు ఇవ్వాలని కావలి తహశీల్దారు పి.శ్రావణ్ కుమార్‌ను కోరారు.

## రాష్ట్రాభివృద్ధే చంద్రబాబు లక్ష్యం

**ప్రజాశక్తి-కావలి :** రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడమే చంద్రబాబు లక్ష్యమని కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌ను కావలి ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ సన్నీ వంశీకృష్ణ, అధికారులతో కలిసి వీక్షించారు. కావలి ఆర్‌డిఒ ఆధ్వర్యంలో కావలి నియోజకవర్గంకు సంబంధించిన డాక్యుమెంట్‌ను తయారు చేస్తున్నందుకు వారిని, వారి టీమ్‌ను కూడా ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో పారిశ్రామికవాడ ప్రగతికి, ఎయిర్పోర్ట్‌లకు, హార్బర్, రామాయపట్నం పోర్ట్ ఇలా అన్నింటిని అనుసంధానం చేసుకుంటూ ఇండస్ట్రీ, అగ్రికల్చర్, ఎడ్యుకేషన్ పరంగా కావలి ప్రగతి పదంలో ముందుకు పోవడానికి వాళ్ళు మంచి డాక్యుమెంట్ తయారు చేస్తారని, వారిని కూడా ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు.

## ‘అళహరి’పై కల్పిత కథనాలు తగవు..

**ప్రజాశక్తి-కావలి :** కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ అళహరి సుధాకర్‌పై కల్పిత కథనాలు తగవని, ఆధారాలు ఉంటే నిరూపించాలని అటువంటి వారిపై లీగల్ నోటీసులు ఇచ్చేందుకు కూడా సిద్ధమని జనసేన పార్టీ కావలి నియోజకవర్గ కోఆర్డినేటర్ తిరుమలశెట్టి సుధీర్ హెచ్చరించారు. సోమవారం ఆయన జనసేన నేతలతో కలిసి పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్ని కుయుక్తులు పన్నినా అళహరి సుధాకర్ నిజాయితీ ముందు పనికి రావని తెలిపారు.

## నిలిచిన విద్యుత్ సరఫరా..

**ప్రజాశక్తి-వరికుంటపాడు :** మండలంలోని పెద్దిరెడ్డిపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని కొండాయ పాలెం, ధర్మవరం, కృష్ణంరాజు పల్లి, విరువూరు పాపన్నగారిపల్లె, గొల్లపల్లి, తోటల చెరువుపల్లి తదితర గ్రామాలలో ఆదివారం సాయంత్రం కురిసిన ఈదురు గాలులు, అకాల వర్షానికి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ లేకపోవడంతో ఆయా గ్రామాలు అంధకారమై ప్రజలు ఇబ్బంది పడ్డారు.

## పైప్‌లైన్ నిర్మాణానికి భూమిపూజ

**ప్రజాశక్తి-బిట్రగుంట :** కప్పరాల తిప్ప గ్రామం లో ఉన్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌కు మంచినీటి కోసం రూ.5.50 లక్షలతో కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి సహకారంతో సోమవారం ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆర్డబ్ల్యుఎస్ఇ రవీంద్రనాథ్, డిప్యూటీ ఎంపిడిఒ నయీమ్ తాజ్ హసన్, అసిస్టెంట్ ఎఇ ప్రతాప్, అజయ్, మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, సుధీర్ బాబు, ప్రభాకర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఆర్‌పి శ్రీనివాస్

## మాదరాజగూడూరులో గ్రామసభ

**ప్రజాశక్తి-నెల్లూరు :** నెల్లూరు రూరల్ మండలంలోని మాదరాజ గూడూరు గ్రామపంచాయతీకి సంబంధించి 17వ విడత సామాజిక తనిఖీ గ్రామస్తుల సమక్షంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో సామాజిక తనిఖీ బృందం కూలీల హక్కులు, రాజీలేని అంశాలపై కూలీలకు అవగాహన కల్పించారు. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ల ద్వారా జరిగిన పనులు, ఖర్చుల వివరాలను తెలిపారు. ఈ గ్రామసభలో సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ, ఎస్ఆర్‌పి రవి, డిఆర్‌పి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ‘ఠాగూర్’స్కూల్‌కు ప్రతిభా అవార్డులు

**ప్రజాశక్తి-ఎఎస్‌పేట :** ఎఎస్‌పేటకు చెందిన ఠాగూర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులకు మూడు, మండలంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు 4 ప్రతిభా అవార్డులను అందుకున్నట్లు ఎంఇఒలు జ్యోతి, సాయిప్రసాద్ పత్రికా ముఖంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంఇఒలు మాట్లాడుతూ నెల్లూరు కస్తూరిదేవి గార్డెన్‌లో షైనింగ్ స్టార్ ప్రతిభ అవార్డుల వేడుకను సోమవారం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా తమ స్కూలు విద్యార్థులైన ఎండి అప్స, జె.మధు లేఖ, ఎం. హనిప్రియ, షైనింగ్ స్టార్ అవార్డులకు ఎంపికయ్యారు. అదేవిధంగా మండలంలోని ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులైన శ్రీ కొలనుకు చెందిన మోరం లక్ష్మీహన్సిక, చేజర్ల వైష్ణవి, కావలి ఎడవల్లి ఉన్నత పాఠశాలకు చెందిన ముప్పూరి వర్షిత, గుడిపాడుకు చెందిన పాలకీర్తి, ప్రత్యూష ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు రూ.20వేల నగదు, సర్టిఫికెట్, మెడల్ బహుకరించారు. ఈ అవార్డులను జాయింట్ కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి, ఎంపీ వేమిరెడ్డి. ప్రభాకర్ రెడ్డి గారు, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, చేతులమీదుగా అందుకున్నారు. ఎఎస్‌పేట మండలంలో మొత్తం ఏడు మందికి ప్రతిభా అవార్డులు రావడంతో, మండల విద్యాశాఖ అధికారులకు, విద్యార్థుల తల్లిదండ్రులు, మండల ప్రజలు, టిడిపి నాయకులు అబ్బూరి రమేష్‌నాయుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.


**మహారాజశ్రీ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు : తిరుపతి**

**O.S.NO. 1118 / 2023**

యన్. సరళావతి ...వాది

Vs

జి. అమరేంద్ర ...ప్రతివాది

**ప్రతివాదికి సమన్లు**

To
G. Amarendra, S/o G. Gunaiah,
Veerampalli Village and Post,
Manubolu Mandal, Nellore Dist.

పై దావాలో మీ యొక్క హాజరుకు గాను 17.06.2025 వ తేదిన పై కోర్టులో వాయిదా వున్నది. ఆ దినం మీరు గాని, మీ తరపు వకీలు గాని, ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు,
**రాయపనేని గజేంద్ర, బి.కాం., బి.ఎల్.,**
**అడ్వకేట్.**
**డోర్‌నెం. 19-3-1/సి4, 3వ క్రాస్,(ఎడమ)**
**పోస్టల్ కాలనీ, రేణిగుంట రోడ్డు,**
**తిరుపతి.**



**CHANGE OF NAME**

I, KOTAKONDA NISHITHA ( Old name), Resident of D.No.9-25-1A, North Vinayaka Veedhi, Janathapet North, Near Railway Station, Kavali-524201, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as **KOTAKONDA KOMALI NISHITHA PRIYA** ( New name) W/o. KAMAL TEJ MALLI.



**వేలం నోటీసు**

ఇందుమూలముగా తెలియచేయటం ఏమనగా **తుంగా రాజశేఖర్ రెడ్డి,** తండ్రి **ఆదిశేష రెడ్డి** కి సంబంధించిన ఈ క్రింది షెడ్యూల్ వ్యవసాయ భూమి **ఎకరాలు 15.00 సెంట్లు** సీనియర్ సివిల్ జడ్జి, కోవూరు వారు **I.A.No.12/2020 I.P.No.13/2020** లో ఇచ్చిన ఉత్తర్వులు ప్రకారం అఫిషియల్ రిసీవర్ వారు **తేదీ 15.02.2021** న స్వాధీనం చేసుకొన్నారు. సదరు భూమి **ఎకరాలు 15.00 సెంట్లుని తేదీ 02.07.2025** న **ఉదయం 10.30 నిమిషములకు** అఫిషియల్ రిసీవర్ వారి కార్యాలయము నందు సదరు భూమిని ఒక సంవత్సరము లీజుకు అనగా **తేదీ 30.05.2026** వరకు లీజు హక్కులను వేలం వేయుదురు. ఆసక్తి ఉన్న వారు వేలం పాటలో పాల్గొన వచ్చును. వేలం పాటలో ఎక్కువ మొత్తం పాడుకొన్న పాటదారు పూర్తి పైకం ఆరోజే చెల్లించవలెను. మిగతా విషయములు అఫిషియల్ రిసీవర్ వారి కార్యాలయము, నెల్లూరు వారిని సంప్రదించవలెను.

**షెడ్యూల్**

**ITEM No.1 :** Sri Potti Sreeramulu Nellore District Registration, Buchireddipalem Sub- Registration, Dagadarthi Mandalam, Pedaputted Revenue Gramam, Extent Ac.1.40 cents Survey No.147/B, Ac.1.18 cents, Survey No.147/A, Ac.1.02 cents Survey No. 146/B and Ac.2.02 cents, Survey No.146/A, Total Ac.5.62 cents.

**తూర్పు:** పారుదల కాలువ కొంత వరకు, పెనుమల్లి అశోక్ రెడ్డి భూమి కొంత వరకు, **దక్షిణం:** బెజవాడ కొండారెడ్డి భూమి, **పడమర:** పెనుమల్లి వినయ్ కుమార్ రెడ్డి భూమి, **ఉత్తరం:** పారుదల కాలువ.

**ITEM No.2**: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్, కోవూరు సబ్ రిజిస్ట్రేషన్, కొడవలూరు మండలం, గండవరం రెవెన్యూ గ్రామం విస్తీర్ణం య.1.11 సెంట్లు సర్వే నెం.803-1, య.2.17 సెంట్లు సర్వే నెం.802, Ac.0.82 cents Survey No.801-1 మరియు య.5.28 సెంట్లు సర్వే నెంబర్ 801-1, మొత్తం విస్తీర్ణం 9.38 సెంట్లు ఈ క్రింది హద్దులలో **తూర్పు:** పైడేరు కాలువ, **దక్షిణం:** డ్రైనేజీ కాలువ, **పడమర :** పిట్టు ధర్మారెడ్డి భూమి, **ఉత్తరం :** తుంగ ఉపేంద్ర రెడ్డి భూమి

**అఫిషియల్ రిసీవర్**
నెల్లూరు.



**వేలం నోటీసు**

ఇందుమూలముగా తెలియచేయటం ఏమనగా **తుంగా ఉపేంద్ర రెడ్డి,** తండ్రి **ఆదిశేష రెడ్డి** కి సంబంధించిన ఈ క్రింది షెడ్యూల్ వ్యవసాయ భూమి **ఎకరాలు 06.81 సెంట్లు** సీనియర్ సివిల్ జడ్జి, కోవూరు వారు **I.A.No.198/2020 I.P.No.12/2020** లో ఇచ్చిన ఉత్తర్వులు ప్రకారం అఫిషియల్ రిసీవర్ వారు **తేదీ 15.02.2021** న స్వాధీనం చేసుకొన్నారు. సదరు భూమి **ఎకరాలు 06.81 సెంట్లుని తేదీ 02.07.2025** న **ఉదయం 10.30 నిమిషములకు** అఫిషియల్ రిసీవర్ వారి కార్యాలయము నందు సదరు భూమిని ఒక సంవత్సరము లీజుకు అనగా **తేదీ 30.05.2026** వరకు లీజు హక్కులను వేలం వేయుదురు. ఆసక్తి ఉన్న వారు వేలం పాటలో పాల్గొన వచ్చును. వేలం పాటలో ఎక్కువ మొత్తం పాడుకొన్న పాటదారు పూర్తి పైకం ఆరోజే చెల్లించవలెను. మిగతా విషయములు అఫిషియల్ రిసీవర్ వారి కార్యాలయము, నెల్లూరు వారిని సంప్రదించవలెను.

**షెడ్యూల్**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్, కోవూరు సబ్ రిజిస్ట్రేషన్, కొడవలూరు మండలం, గండవరం రెవెన్యూ గ్రామం విస్తీర్ణం య.2.81 సెంట్లు సర్వే నెం.803-1, య.1.00 సెంట్లు సర్వే నెం.802, మరియు య.3.00 సెంట్లు,సర్వే నెంబర్ 801-1, మొత్తం విస్తీర్ణం 06.81 సెంట్లు ఈ క్రింది హద్దులలో **తూర్పు:** పైడేరు కాలువ, **దక్షిణం:** తుంగ రాజశేఖర్ రెడ్డి భూమి, **పడమర :** పారుదల కాలువ, **ఉత్తరం :** కొండూరు ఉషాలక్ష్మి భూమి.

**అఫిషియల్ రిసీవర్,** నెల్లూరు.



**In the Court of the Principal District Judge : Nellore**
**I.A.No. 1031 / 2022**
**O.S.No. 98 / 2012**

**1. Munaga Nageswara Rao**
**2. Polamreddy Ravindra Reddy**
- Petitioners / Plaintiffs

Vs

**1. Bollineni Venkata Ramanaiah**
and 2 others - Respondents / Defendants

**Notice**

To,
**R1. Bollineni Venkata Ramanaiah,** S/o **Kondapa Naidu,** residing at Door No.25-2-507, New Military Colony, Vedayapalem, Podalakuru Road, Nellore, SPSR Nellore District.
**R2. Bollineni Amareswari,** W/o **Venkata Ramanaiah,** residing at Door No.25-2-507, New Military Colony, Vedayapalem, Podalakuru Road, Nellore, SPSR Nellore District.
**R3. M/s. Shambhavi Engineers, Nellore,** represented by its Managing partner **Bollineni Venkata Ramanaiah,** S/o **Kondapa Naidu,** residing at Door No.25-2-507, New Military Colony, Vedayapalem, Podalakuru Road, Nellore, SPSR Nellore District.

పై నెంబరున పిటిషనర్లు/వాదులు పై తెలిపిన కోర్టులో ఫైనల్ డిక్రీ పిటిషన్ దాఖలు చేసి యున్నారు. సదరు పిటీషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే16-06-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

**దామా ధమరేశ్వర్,** బి.ఎ., బి.ఎల్.,
పిటిషనర్లు / వాదులు తరపు అడ్వకేట్, నెల్లూరు.



**In the Court of the Principal District Judge : Nellore**
**I.A.No. 1032 / 2022**
**O.S.No. 98 / 2012**

**1. Munaga Nageswara Rao**
**2. Polamreddy Ravindra Reddy**
- Petitioners / Plaintiffs

Vs

**1. Bollineni Venkata Ramanaiah**
and 2 others - Respondents / Defendants

**Notice**

To,
**R1. Bollineni Venkata Ramanaiah,** S/o **Kondapa Naidu,** residing at Door No.25-2-507, New Military Colony, Vedayapalem, Podalakuru Road, Nellore, SPSR Nellore District.
**R2. Bollineni Amareswari,** W/o **Venkata Ramanaiah,** residing at Door No.25-2-507, New Military Colony, Vedayapalem, Podalakuru Road, Nellore, SPSR Nellore District.
**R3. M/s. Shambhavi Engineers, Nellore,** represented by its Managing partner **Bollineni Venkata Ramanaiah,** S/o **Kondapa Naidu,** residing at Door No.25-2-507, New Military Colony, Vedayapalem, Podalakuru Road, Nellore, SPSR Nellore District.

పై నెంబరున పిటిషనర్లు/వాదులు చార్టెడ్ అకౌంటెంట్‌ని అపాయింట్ చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే16-06-2025ది** కి వాయిదా వేసి యున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

**దామా ధమరేశ్వర్,** బి.ఎ., బి.ఎల్.,
పిటిషనర్లు / వాదులు తరపు అడ్వకేట్, నెల్లూరు.


# పలుచోట్ల ‘యోగాంధ్ర’ ర్యాలీలు

**ప్రజాశక్తి - ఉదయగిరి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టే మెగా యోగాంధ్ర కార్యక్రమంను ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని ఎంపిడిఒ అప్పాజీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన అన్ని శాఖల అధికారులతో రాజకీయ నాయకులతో స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి యోగా కేంద్రం రంగనాయకులు గుడి దగ్గర వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బయన్న, మైనార్టీ నాయకులు రియాజ్, యువ నాయకులు సందాని, గాజుల షర్ఫుద్దీన్, మట్ల లక్ష్మయ్య, బాబు, అంకయ్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-దుత్తలూరు :** దుత్తలూరు కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు యోగాపై ప్రజలకు అవగాహన మాస్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఎంపిడిఒ మల్లికార్జున, ఎంఇఒ వెంగయ్య, ఆధ్వర్యంలో మండల పరిధిలోని రెవెన్యూ, సచివాలయం, ఎన్‌ఆర్‌ఇజి సిబ్బందితో యోగా ప్రదర్శనపై స్లోగన్ చేస్తూ ప్రజలకు అవగాహన మాస్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎపిఒ బ్రాహ్మయ్య, పంచాయతీ కార్యదర్శి నజీముల్లా, మురళి, ఎఫ్ రమణయ్య, పాల్గొన్నారు.

**పజాశక్తి-ఎఎస్‌పేట :** స్థానిక ఎంపిడిఒ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు యోగాపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, మాస్ ర్యాలీ కార్యక్రమం ఎంపిడిఒ ప్రసన్నకుమారి, తహశీల్దార్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు కస్తూరి, లక్ష్మీదేవి, ఎపిఒ శ్రీనివాసరావు, ఎపిఎం శ్రీనివాసరావు, హౌసింగ్ ఎఇ వివేక్, ఎఒ రేణుక, మండలంలోని అన్ని గ్రామాల అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొని విజయవంతం చేశారు.

**ప్రజాశక్తి-కావలి :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం కావలి మండలం పరిధిలో మండల పరిషత్ కార్యాలయం, అన్ని గ్రామ పంచాయతీలు సచివాలయంలో “యోగాంధ్ర కార్యక్రమం” పురస్కరించుకుని ర్యాలీని నిర్వహించారు. ఎంపిడిఒ సి.హెచ్. శ్రీదేవి అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొని జయప్రదం చేసి ఉన్నారు.

**ప్రజాశక్తి-కావలి :** సోమవారం ఉదయం 10.30 గంటలకు “11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం” సందర్భంగా కావలి మున్సిపల్ ఆఫీసు నుండి ఉదయగిరి బ్రిడ్జి వరకు కావలి ఆర్.డి.ఒ. సన్నీ వంశీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, మున్సిపల్ శాఖ సిబ్బంది, తదితరులు యోగాంధ్ర ర్యాలీ’ని నిర్వహించారు.


**బ్యాంక్ ఆఫ్ బరోడా** बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
ట్రంక్ రోడ్డు కావలి బ్రాంచి
శాంతి నగర్, ఎల్.ఐ.సి ఆఫీస్ ఎదురుగా, కావలి, నెల్లూరు, ఏపి-524201.

**ఋణగ్రహీతకు సంక్షిప్త నోటీసు**

**పుచ్చకట్ల వెంకటవంశీ మల్లికార్జున (దరఖాస్తుదారు),** తండ్రి: లేట్ పుచ్చకట్ల చిన్నయ్య, 5-10-7సి, అన్నాల వారి వీధి, కావలి, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524201.

ప్రజలకు, ముఖ్యంగా ఋణగ్రహీత(లు) శ్రీ పుచ్చకట్ల వెంకటవంశీ మల్లికార్జున గారికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా, బ్యాంక్ మీకు **ది. 01.06.2023** తేదిన మంజూరు లేఖను ఆమోదించిన తర్వాత క్రెడిట్ సౌకర్యాలను మంజూరు చేసింది. అయితే, మా గత నోటీసులు **ది. 08.02.2025** మరియు **ది. 05.03.2025** తేదీలు ఉన్నప్పటికీ, మీరు బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, దీని ఫలితంగా డిఫాల్ట్ అయ్యారు. కావున మీ అప్పును **ది. 08.02.2025**న మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తి **(NPA)** గా వర్గీకరించబడింది.

**లోన్ ఖాతా నెం: 81260600008708, లోన్ మొత్తం: రూ. 12,00,000.00**
**బకాయి మొత్తం: రూ. 10,28,277.18, అప్‌గ్రేడేషన్ మొత్తం: రూ. 1,13,381/-**

| Description of Vehicle | |
|---|---|
| Vehicle type | Motor Car (LMV) |
| Vehicle Registration No. | AP39SY3009 |
| Chassis No | MA3BNC62SPE623801 |
| Engine No | K15CN9249870 |
| Makers name | Maruti Suzuki India Ltd |
| Model Name | Ertiga VXI (O) CNG |
| Fuel Type | Petrol/CNG |
| Color | Prime Oxford Blue |

ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి 30 రోజులలోపు మీరు మొత్తం **రూ. 1,13,381/-** బకాయిను చెల్లించవలసి ఉంటుంది. నిర్ణీత గడువులోగా చెల్లింపు చేయని పక్షంలో, బ్యాంక్ తాకట్టు పెట్టిన చరాస్తులను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి మరియు తాకట్టు పెట్టిన ఆస్తులకు సంబంధించి ఇతర అవసరమైన చర్యలు తీసుకోవడానికి, బకాయి మొత్తాన్ని వసూలు చేసుకోవడానికి ఆస్తులను విక్రయించడానికి అర్హత కలిగి ఉంటుంది. ఏదైనా మిగిలిన బకాయిలు తదుపరి న్యాయపరమైన చర్యలకు దారి తీస్తుంది.

ప్రదేశము: కావలి
తేది: 06-05-2025

బ్రాంచి హెడ్
బ్యాంక్ ఆఫ్ బరోడా, ట్రంక్ రోడ్డు కావలి బ్రాంచి